క్లుప్తంగా

మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 100కోట్లు ఇవ్వాలి

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 100 కోట్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని మున్సిపాలిటీ కార్యాలయం ముందు సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ ఒక రోజు ఉపవాస దీక్ష శిబిరాన్ని సందర్శించి పూలమాలవేసి సంఘీభావం తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, చెక్క వెంకటేష్ ,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, వస్తువుల అభిలాష్, చింతల మల్లేశం, పెంటయ్య, లక్ష్మయ్య, చొప్పరి సత్తయ్య, వెంకటరెడ్డి, నరసయ్య, ఎస్కే అమీర్, షర్ఫుద్దీన్, నాగపురి పాల్గొన్నారు.

రోడ్డు పనులు నిలిపివేయాలి

చౌటుప్పల్ : నష్టపరిహారం చెల్లించకుండానే చేపట్టిన ఎల్‌బీనగర్ నుంచి దండుమల్కాపురం జాతీయ రహదారి విస్తరణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ మండల పరిధిలోని దండుమల్కాపురం, తూప్రాన్‌పేట గ్రామాలకు చెందిన పలువురు బాధితులు శుక్రవారం మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయనవెంట పలువురు రైతులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

గుండాల : మండల కేంద్రంలోని కస్తూరి బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేషం, డాక్టర్ హైమావతి, కరుణ, స్వర్ణలత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఉద్యమకారులను గుర్తించాలి

వలిగొండ : తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సింగిశెట్టి క్రిష్టఫర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన గందమల్ల బాలయ్యను నియామిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్,ఉపాధ్యక్షులు లింగయ్య, రమేష్, ఎక్కలదేవి శ్రీనివాస్, గంగదారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

'పోరుబాట'లో గుర్తించిన సమస్యలు పరిష్కరించాలి


ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీలో ఇటీవల సీపీఎం నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ వెంకటేశ్వరనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నర్సింహ, ఎండీ.పాషా, ధర్మయ్య, శ్రీనివాస్, దాసు, బొడ్డు అంజిరెడ్డి, గోశిక కరుణాకర్ పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో మరమ్మతులు

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామ మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య శుక్రవారం తన సొంత ఖర్చులతో గ్రామంలోని రోడ్లు, మురుగు కాల్వలకు రూ.1లక్ష ఖర్చు చేసిమరమ్మతులు చేయించారు. గ్రామంలో నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భంగా గ్రామ దేవతల ఆలయాల చుటూ పెరిగిన కంప చెట్లను జేసీబీ సహాయంతో తొలగించారు.

గ్రామాలు విలీనమంటూ సోషల్ మీడియాలో ప్రచారం

బీబీనగర్: ఘట్‌కేసర్ మండల పరిధిలో గల అవుశాపూర్, అంకుషాపూర్, మాదారం గ్రామాలను బీబీనగర్ మండలంలోని విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రెండు రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడం చర్చనీయంశంగా మారింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆయా గ్రామాల ప్రజలు శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను కూడా కలిసి వినతిపత్రం ఇచ్చారు. విలీనంపై తమకు సమాచారం ఉందని, ప్రభుత్వం అలాంటి నిర్ణయం తీసుకోవద్దని, అవసరమయితే ఘట్‌కేసర్ మున్సిపాలటీలో కలపాలని, లేనిపక్షంలో యథావిధిగా కొనసాగించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంపై వివిధ పార్టీల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు శనివారం కొండమడుగు సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.

హామీలు అమలు చేయాలి

బొమ్మలరామారం : ప్రజలకు హామీలను అమలు చేయాలని సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటేష్ , భారతమ్మ, రేపాక మీనయ్య, విట్టల్, మురళి, శివ పాల్గొన్నారు.

● ఎండిన వృక్షాలు.. పొంచి ఉన్న ప్రమాదం

రామన్నపేట : నిత్యం రద్దీగా ఉండే చిట్యాల–భువనగిరి రహదారి పక్కనే చాలా చోట్ల చెట్లు ఎండిపోయి ఉన్నాయి. ఎండిపోయి ఉన్న చెట్లను తొలగించకపోవడంతో ప్రమాద కరంగా మారాయి. రోడ్డుపై ప్రయాణించే వారు వాటిని చూసి ఎప్పుడు విరిగిపడాతాయో తెలియక భయాందోళనకు గురవుతున్నారు. ఈదురుగాలులు బలంగా వీచినప్పుడు, వర్షాలకు చెట్లు కూలే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు. అధికారులు ప్రమాదం జరిగితేనే తప్పా స్పందించరా.. అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ఎండిన చెట్లను తొలగించాలని కోరుతున్నారు.


చిట్యాల - భువనగిరి రోడ్డుపై ఎండిపోయిన చెట్టు

● మాసాన్‌పల్లి చెరువు వెల వెల !

గుండాల మండలంలో గత సంవత్సరం జూలై మాసంలో వర్షాలు సమృద్ధిగా కురిసి కుంటలు, చెరువులు అలుగులు పోశాయి. రైతులు వ్యవసాయాన్ని పండుగలా సాగు చేశారు. ఈ సంవత్సరం నేటి వరకు వర్షాలు కురవక పోవడంతో మాసాన్‌పల్లి చెరువు అడుగంటింది.

– గుండాల


నీరు లేక ఎండిపోయిన మాసాన్‌పల్లి చెరువు

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

ఆలేరురూరల్ : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ఎస్సై వెంకట శ్రీను అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి భవిష్యత్‌ను అందకారంలోకి నెట్టేసుకుంటన్నారని తెలిపారు. చైన్ స్నాచింగ్ దొంగతనా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకుగు లోకేష్, కాసుల భాస్కర్, పర్వ నరేష్, రంజిత్, ఊత పవన్, చరణ్, నవీన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.


ఆలేరురూరల్ : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటశ్రీను

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

వలిగొండ : యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్సై మహేందర్ , డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. డ్రగ్స్ వద్దు, ఆరోగ్యం ముద్దు నినాదంతో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. జిల్లాలో ఎక్కడ డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కవిడె నరేష్, ధ్యానబోయిన యాదగిరి, ఎండి సలీం, మల్లేశం, గణేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వలిగొండ : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ మహేందర్, డీవైఎఫ్ఐ నాయకులు

ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలి

● మున్సిపల్ కమిషనర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరిటౌన్ : పట్టణంలోని ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పలు వార్డులో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అదేవిధంగా డ్రై డే కార్యక్రమంలో భాగంగా వార్డుల్లోని మురుగు కాలువల్లో ఆయిల్స్ బాల్స్ వేశారు. ప్ర తిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

ఆత్మకూరు(ఎం): వన మహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎంపీడీఓ రాములు నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమీక్ష సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ప్రతి రోజు నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా శానిటేషన్ చేయించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బొడిగె రమేష్ పాల్గొన్నారు.


భువనగిరిటౌన్ : మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ పొతంశెట్టి వెంకటేశ్వర్లు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

భూదాన్‌పోచంపల్లి : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని కౌన్సిలర్ కుడికాల అఖిల బలరాం అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 11వ వార్డులో మున్సిపల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి తొట్లలో నిల్వ ఉన్న నీటిని పారబోశారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, మున్సిపల్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మోత్కూరు : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. మున్సిపాలిటీలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడి బజార్‌లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిరోష అమరావతి, సైదమ్మ, నవనీత, జ్యోతి, పుష్ప, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఆత్మకూరు(ఎం): ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ రాములనాయక్ అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వంశీకృష్ణ, ఎంపీఓ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

ఆలేరురూరల్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులో విద్యారంగానికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లను పెంచాలన్నారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు బూడిద శ్రవణ్ కుమార్, తుంగ శ్రవణ్ కుమార్ శివప్రసాద్, మహేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

రాజాపేట : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, రాష్ట్ర సహయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ అన్నారు. శుక్రవారం ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహం నుం అంబేద్కర్ విగ్రహం వరకు ప్రధాన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా కన్వీనర్ ఇంజ మహేష్, కోళ్ల జహంగీర్, దుబ్బాసి శ్రీను, పెరుమాండ్ల కిషన్, బడె ఎల్లయ్య, మోత్కుపల్లి నవీన్, సురేష్, బాలకిషన్, బాలరాజు, సంపత్, కొమురయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం ఇంద్రపాలనగరంలో సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నల్ల స్వామి, నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, నల్ల శంకరయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, కాటెపల్లి యాదయ్య, శివగల్ల ముత్యాలు, గర్దాసు రవిందర్, సింగనబోయిన జంగయ్య, చంద్రయ్య, నల్ల లింగస్వామి, పరశురాములు, లింగస్వామి పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో..

భూదాన్‌పోచంపల్లి : 30ఏళ్ల కల నెరవేరిందని బీజేపీ ఎస్సీమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు వెంకటేశం అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ, మండల అధ్యక్షులు డబ్బీకార్ సాహేశ్, గుండ్ల రాజుయాదవ్, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెకాడి బసవయ్య, నోముల గణేశ్, ప్రభాకర్, లింగస్వామి, సుశీల, తండ రమేశ్, మూటపురం రవి, వంగూరి సిద్ధు, గంగదేవి విజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


భూదాన్ పోచంపల్లి : మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

వలిగొండ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి శుక్రవారం బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోళ్ల సుదర్శన్,పల్లెర్ల నర్సింహ్మా, రాచకొండ కృష్ణ,లింగస్వామి, మచ్చగిరి,వెంకటేశం, నాగరాజు, మహేష్, అమరేందర్,శ్రీశైలం, రమేష్, జంగయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇచ్చిన సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్థానిక వలిగొండ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఎస్సీ మోర్చా మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు ఎర్ర గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, ఉబ్బు బుచ్చయ్య, రంగయ్య, రాజ్‌కుమార్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, చిరంజీవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, కట్ట కృష్ణ, తొర్పునూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

పంతంగిలో..

ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని పంతంగి గ్రామంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. గ్రామ స్టేజీ వద్ద ఉన్న బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోయ లింగస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, సంజీవ, నర్సింహ, యాదయ్య, శంకరయ్య, జ్యోతిబస్, వెంకట్, బాబు, నిరంజన్ పాల్గొన్నారు.


రాజాపేట : మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మోత్కూరు : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని పాలడుగు, దత్తప్పగూడెం గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ కార్యదర్శి కందుకూరి ప్రకాష్, కొణతం నాగార్జున్‌రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, మరాటి అంజయ్య, చేకూరి మల్లేష్, ముత్తినేని తిరుమలేష్, యాకేష్, ఎడ్ల రాము, జినుకల దశరథ, మత్స్యగిరి, పోల్కం శివ శ్రీధర్ గౌడ్, వంగాల శ్రీనివాస్, కె.ప్రశాంత్, గడ్డం నర్సయ్య పాల్గొన్నారు. దత్తప్పగూడెంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముక్కెర్ల మల్లేష్, చింత చంద్రయ్య, తొంట నరేందర్, రాములు, భిక్షపతి, ప్రశాంత్, ఎల్లంకి స్వామి పాల్గొన్నారు. పాలడుగులో మంద కృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొంపెల్లి రమేష్, బద్దం యాదగిరిరెడ్డి, బొడిగె మత్స్యగిరి, ఎస్.నర్సిరెడ్డి, అంజయ్య, కె.వెంకన్న, కె.రమేష్, కె.అంజయ్య, ఎం.మల్లయ్య, శివరాత్రి ఇద్దయ్య, జెల్లా నాందేవ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లోనే సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని ధర్నా


నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ధర్నా చేస్తున్న న్యాయవాదులు

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోనే సీనియర్ సివిల్‌జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేపట్టిన నిరసన కార్యక్రమం కొనసాగింది. ఇందులో భాగంగా శుక్రవారం న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి కోర్టు ప్రధాన గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. జీఓ నంబర్ 50ను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు రాపోలు వేణు, తాడూరి పరమేష్, జెల్ల రమేష్, మహిపాల్‌రెడ్డి, అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, పిట్టల భిక్షమయ్య, వాకిటి నర్సింహా రెడ్డి, ఎస్ఆర్.భిక్షపతి, తడక మోహన్, బడుగు శ్రీకాంత్, ఖయ్యాం పాష, వెంకటయ్య, పరమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'దివీస్' సేవలు అభినందనీయం


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సత్తిరెడ్డి

వలిగొండ : గ్రామాల్లో దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. శుక్రవారం రెడ్లరేపాకలో దివీస్ ల్యాబరేటరీ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో జహంగీర్, శంకరయ్య, నర్సింహ, సాయికృష్ణ పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి

భువనగిరి : పుట్టిన బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో తల్లిపాల ప్రాముఖ్య త గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ విజయకుమారి, సీడీపీఓ శైలజ, నర్మద, నాగమణి, పద్మ పాల్గొన్నారు.

గుండాల : పుట్టిన బిడ్డకు ముర్రు పాలు అమృతంతో సమానం డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని అన్నారున. గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు షమీమ్‌బి, యాకుపాషాభేగం, హైమావతి పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం, తాజ్‌పూర్, బస్వాపురం గ్రామాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ దినాకర్, డాక్టర్ సిల్వియ, శ్రీదేవి, ఊర్మిల, మౌనిక పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లిలో తల్లిపాల వారోత్సవా లను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు విలియం, పావని, హరీ ష్, స్వర్ణలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జంగమ్మ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి.కౌశల్య అనిత, కౌశల్య, ప్రధానోపాధ్యాయుడు ఎండీ నజీబ్, పి.సునీత, బేబి శాలిని, సునీత పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శం కరయ్య, సూపర్‌వైజర్ మదురమ్మ,ఎంపీఓ ప్రేమలత , రాములమ్మ, సోమనాగేశ్వరి, పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : తల్లి పాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషారాణి, లక్ష్మి, రమ, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శోభ, లత, జానకి, మమత, సువర్ణ, మమత, స్వరూప పాల్గొన్నారు.


గుండాల : తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని

వలిగొండ : తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనమ్మ, అంగన్‌వాడీ టీచర్ సోమేశ్వరీ, వసంత, సునీత పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగులోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో శోభరాణి, అమల, అలివేలు, గోపమ్మ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జి.వాణి, ఎం.నాగమ్మ, డి.కళమ్మ, దివ్యశ్రీ, మంగ, జిట్ట రజిత పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్ సాంబులమ్మ, మరియమ్మ, అశ్విని, శ్రీవాణి, ధనమ్మ, జానకి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పలు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, అరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో సీపీఐ మండల కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మారుపాక వెంకటేశం, సహాయ కార్యదర్శిగా నరేష్‌లరె ఎన్నుకున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన బాలగోని నగేష్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని పెద్దకొండూర్ గ్రామంలోని సాయియాదాద్రి సేవా వృద్ధాశ్రమంలో ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం అన్నదానం చేశారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని సీతావా నిగూడెం గ్రామానికి చెందిన తంతరపల్లి బాలరాజు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం జెడ్పీహెచ్ఎస్ 1992–93 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.17,800ల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శెట్టి శ్రీనివాస్, దోర్నాల గణేశ్, ఏలే శ్రీనివాస్, ఇంజమూరి యాదగిరి, వెంకటేశం పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామంలో ఇటీవల మృతిచెందిన మద్దెపురి మల్లమ్మ కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకుడు కూనూరు సాయి కుమార్ శుక్రవారం పరామర్శించాడు. అనంతరం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయనవెంట మద్దెపురి ఐలయ్య, లింగయ్య, సత్యనారాయణ, పద్మయ్య, కూనూరు రాజు పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవమని నిరూపించుకోవాలి

యాదగిరిగుట్ట: యాదాద్రి కొండపైన అనుమతులు, దేవస్థానం ఉద్యోగుల బదిలీల విషయంలో అడ్డుకునేందుకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య డబ్బులు వసూలు చేశారని వస్తున్న ఆరోపణలు అవాస్తవని నిరూపించుకోవాలని బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో గడ్డం చంద్రం, సయ్యద్ బాబా, షేక్ దావూద్, గడ్డమీది రాజాలు, దండబోయిన వీరేశం, క్రాంతి, యండి యాకూబ్, భక్త కన్నప్ప, మల్లేష్, చిరంజీవి పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేయడం తగదు

యాదగిరిగుట్ట: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, ప్రజల్లో ఆదరణ పొందుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ వైకుంఠద్వారం పాదాల వద్ద శుక్రవారం పలువురు నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతిగౌడ్, నర్సింహ, హేమేందర్, శ్రీధర్, , శ్రీనివాస్‌రెడ్డి, భరత్, శేఖర్, నరేష్, వాణి, అరుణ పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐపై చర్య తీసుకోవాలి

అడ్డగూడూరు : చేతిలో పట్టుకుని వస్తున్న కల్లు లొట్టిని పగలగొట్టిన ఎక్సైజ్ సీఐపై చర్య తీసుకోవాలని మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన దేవాంజీ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కల్లు గీసుకుని ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో ఎక్సైజ్ శాఖ సీఐ రవి చంద్రారెడ్డి తనను ఆపి తన చెతిలోన్న కల్లు లొట్టిని పగలగొట్టాడని ఆరోపించారు. ఈ విషయపై ఎక్సైజ్ సీఐ రవిచంద్రారెడ్డి ని వివరణ కోరగా ఎవరిపై దాడి చేయలేదని ఎవరి కల్లు లొట్టిని పగలగొట్ట లేదని తెలిపారు.

జూడో పోటీల్లో విద్యార్థి ప్రతిభ

మోత్కూరు : ఇటీవల వరంగల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఊర మత్స్యగిరి ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించారు. శుక్రవారం ఊర మత్స్యగిరిని కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభాజస్టిస్, లెక్చరర్లు అభినందించారు.